పత్రికాప్రకటన కాకినాడ, డిశంబర్ 11, 2017.

మీ-కోసం ప్రజావాణిలో వచ్చిన అర్జీలు, పిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్-2 జే.రాధాకృష్ణమూర్తి సంబంధిత అధికారులను ఆదేశించారు.

సోమవారం నాడు కలక్టరేట్ నుండి వివిధ డివిజన్ మరియు మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆదేశాలు జారీ చేసి ప్రజాసమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టరు-2 జే.రాధాకృష్ణమూర్తి సూచించారు. సుమారు 154 మంది అర్జీదారులు ప్రజావాణికి హాజరై తమ అర్జీలను సమస్యలను జేసి-2 జే.రాధాకృష్ణమూర్తి, డిఆర్ఓ యు.సి.జి.నాగేశ్వరరావుకు అందజేశారు. ఈ ప్రజావాణిలో భూసర్వే, పింఛన్లు, ఉద్యోగాలు, ఉపాధి, రేషన్ కార్డులు, ఇళ్ళు, ఎస్సి, బిసి కార్పొరేషన్ రుణాలు కావాలని అధిక సంఖ్యలో అర్జీలు రాగా, వాటిని సంబంధిత అధికారులకు అందజేసి, పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని జాయింట్ కలక్టర్-2 వారికి ఆదేశాలు జారీ చేశారు. కొన్ని అర్జీలు ఫ్యాక్స్ ద్వారా సంబంధిత ఆర్డిఓలు తహాశిల్దార్లు, ఎంపిడిఓలకు పంపి సత్వర చర్యలు చేపట్టాలని జేసి-2 వారిని ఆదేశించారు.

పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంనకు చెందిన యర్రంశెట్టి అమ్మాజీ, భర్త రమణ, గ్రామంలోని బ్రాహ్మణ చెరువు వీధి, డో.నెం.1-62, ఇంటి నందు నివశించుచున్నానని, ప్రక్క ఇంటి వారు ఆమెను తన కుటుంబ సభ్యులకు తన దారిలో నడవకుండా అడ్డగించుచున్నారని, గ్రామ పెద్దలకు రెవెన్యూ అధికారులకు చెప్పినా ఎటువంటి చర్యలు లేవని తన దస్తావేజులలోని సరిహద్దుల ప్రకారం దారి మార్గంలోతిరుగుటకు వీలు కల్పించాలని జేసి-2 ను కోరగా పెద్దాపురం తహాశిల్దార్‌ను పరిశీలించి, తగు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. అయినవిల్లి మండలం తోట రాముడు గ్రామంనకు చెందిన వర్రేగోపాలరావు తన కుమారుడు స్వామి నాయుడు 38సంవత్సరాలు 1-7-2016వతేదీన ఎలక్ట్రికల్‌షాక్ వల్ల చనిపోయాడని, ఇంటి పోషణకు అతడే ఆధారమని జేసి-2కు తెలుపగా, అయినవిల్లి తహాశిల్దార్ విచారణ జరిపి ప్రభుత్వ పథకంనకు అర్హుడా కాదా నివేదిక సమర్పించాలని ఆయన ఆదేశించారు. పెద్దాపురం శివాలయం వీధికి చెందిన అరవవిల్లి ఆంజనేయగుప్తా తిమ్మాపురం పంచాయతీలో గల తన భూమిని కొండపిల్లి పుత్తరం, ప్లాట్ నెం.50 అక్రమంగా ఆక్రమించుకొని తనను చంపుతాననిబెదిరిస్తున్నాడని తనకు ప్రాణ రక్షణ కల్పించాలని జేసి-2ను కోరగా, కాకినాడ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్‌కు తగు చర్యలు చేపట్టాలని కోరారు. కోరుకొండ మండలం జంబూపట్నం గ్రామస్తులు పిల్లి సుబ్రహ్మణ్యం ఓలేటి నాగూర్ తమ కుమారులు అయినవిల్లి వెంకటసాయి 10 సంవత్సరాలు, ఓలేటి తరుణ్, 8 సంవత్సరాలు గత నవంబరు 11వ తేదీ నుండి కనిపించటం లేదని కోరుకొండ పోలీస స్టేషన్‌లో ఫిర్యాదు చేసామని, అనేక ప్రాంతాలు తిరిగామని ఎక్కడా కనిపించ లేదని, వారిని వెతికించాలని జేసి-2కి ఫిర్యాదు చేయగా, కాకినాడ పోలీస్ సూపరింటెండెంట్‌ను కలవాలని ఆయన తెలిపారు. ముమ్మిడివరం మండలం అయినాపురం గ్రామానికి చెందిన రొక్కాల సతీష్, చిట్టూరి కళ్యాణి కులాంతర వివాహం చేసుకున్నామని ప్రోత్సాహం పథకంలో ప్రోత్సాహం మంజూరు చేయాలని జేసి-2కి అర్జీని సమర్పించగా, సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులను తగు చర్యలు చేపట్టవల్సింనదిగా ఆదేశించారు. సఖినేటిపల్లి మండలం, అప్పని రాముని లంకగ్రామానికి చెందిన నెహ్రూ సమిష్టి వ్యవసాయ సహకార సంఘం రైతులు వారీ భూములను ఆనుకుని కొంత మంది రైతులు వారి జిరాయితీ భూములలో ఆక్వా సాగు చేస్తున్నారని, సొసైటీ భూముల పంట పొలాలకు నష్టం కలుగుతుందని జేసి-2కు తెలుపగా మత్స్య శాఖ జేడిని తగు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

(సమాచార శాఖ చే జారీ )